## నారాయణఖేడ్ నియోజకవర్గంలో 2,31,188 మంది ఓటర్లు

నారాయణఖేడ్, నవంబర్ 11: ఎన్నికల నిబంధనల ప్రకారం శుక్రవారం ఖరారు చేసిన తుది ఓటరు జాబితా ప్రకారం.. నారాయణఖేడ్ నియోజకవర్గంలో మొత్తం 2,31,188మంది ఓటర్లు ఉన్నట్లు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆర్డీవో వెంకటేశ్ తెలిపారు. ఇందులో భాగంగా 1,16,581మంది పురుషులు, 1,14,599మంది స్త్రీలు ఉండగా, 8మంది ఇతరులు ఉన్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గంలో మొత్తం 296పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఆయన వివరించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు నమోదు ప్రక్రియను నిరంతరాయంగా చేపట్టి ఈ నెల 10న తుది జాబితా ఖరారు చేసినట్లు ఆర్డీవో తెలిపారు.

## మహిళా కానిస్టేబుల్ మృతి


ఫౌజియ (ఫైల్)

రామచంద్రాపురం, నవంబర్ 11 : రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళా కానిస్టేబుల్ దవాఖానలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం మృతి చెందింది. కొల్లూర్ ఇన్‌స్పెక్టర్ సంజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. పరిగి మండలం నారాయణపూర్‌కి చెందిన ఫౌజియ 2018 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్. ఆమె ప్రస్తుతం కొల్లూర్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తుంది. గత నెల 15వ తేదీన ఉదయం ఎప్పటిలాగే డ్యూటీకి స్కూటీపై వస్తున్న క్రమంలో తెల్లాపూర్ హుడా రోడ్డులో ఆమెకు ఎదురుగా వచ్చిన అశోక్‌లేల్యాండ్ వాహనం ఢీకొట్టింది. దీంతో ఆమె తలకు బలమైన గాయం కావడంతో మాదాపూర్ మెడికవర్ దవాఖానకు తీసుకెళ్లారు. దవాఖానలో చికిత్స పొందుతు ఆమె శనివారం మృతి చెందింది. మృతిచెందిన విషయం తెలియడంతో మియాపూర్ ఏసీపీ, ఇన్‌స్పెక్టర్, ఎస్సైలు, పోలీసు సిబ్బంది దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. హుడా రోడ్డులో డ్రైనేజీ పైపులైన్ పనులు మధ్యలోనే ఆగిపోవడంతో వాహనాలు వన్‌వే రూట్‌లో వెళ్తున్నాయి. రోడ్డు మొత్తం గుంతలు కావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని, అధికారులు స్పందించి రోడ్డుని బాగు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.


అజ్జమర్రిలో బీఆర్ఎస్ కరపత్రం అందజేస్తున్న సర్పంచ్,ఉప సర్పంచ్

## కాంగ్రెస్, బీజేపీలను నమ్మి మోసపోవద్దు

చిలిపిచెడ్, నవంబర్ 11: గ్రామాల్లోని ప్రజలు కాంగ్రెస్, బీజేపీల ను నమ్మి మోసపోవద్దని అజ్జమర్రి సర్పంచ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు పట్లోళ్ల పరశురాంరెడ్డి రైతులకు, కార్యకర్తలకు సూచించారు. శనివారం చిలిపిచెడ్ మండలంలోని అజ్జమర్రిలో ఉప సర్పంచ్ పోచయ్య, బీఆర్ఎస్ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. అనంతరం ప్రజలకు, రైతులకు, మహిళలకు బీఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ బీజేపీ, కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ఆ పార్టీ నాయకులకే నమ్మకం లేదని, ఈ ఎన్నికలలో కారు గుర్తుకు ఓటేసి నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## దర్గా మరమ్మతులకు విరాళం

చిలిపిచెడ్, నవంబర్ 11: కులమతాలకతీతంగా దేవాలయాల అభివృద్ధి కోసం తన వంతుగా కృషి చేస్తానని దాత తార విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. శనివారం చిట్కుల్ గ్రామానికి చెందిన దాత తార విష్ణువర్ధన్‌రెడ్డి తండ్రి తార అంజిరెడ్డి జ్ఞాపకార్థం చిట్కుల్ గ్రామంలో హజరత్ మహబూబ్ సుభాని సాహెబ్ పిరానే పీర్ దస్తగిర్ దర్గా మరమ్మతుల కోసం ముస్లింల విజ్ఞప్తి మేరకు రూ.లక్ష 11 వేలు విరాళం అందజేశారు. కార్యక్రమంలో ఖదీర్, హుస్సేన్, ఇమ్రాన్, అఖిల్, షఫీ, గౌస్, షకీల్, నాయకులు మాజీ సర్పంచ్ భూమయ్య పాల్గొన్నారు.

## నేడు చిలిపిచెడ్‌లో బీఆర్ఎస్ ప్రచారం

చిలిపిచెడ్, నవంబర్ 11: చిలిపిచెడ్ మండలంలోని నేడు(ఆదివారం)బీఆర్ఎస్ ఎన్నిక ప్రచారం నిర్వహిస్తున్నట్లు శనివారం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పట్లోళ్ల అశోక్‌రెడ్డి తెలిపారు. ఈ ఎన్నిక ప్రచారంకు నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి,అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి ఉదయం 9 గంటలకు జగ్గంపేటలో ప్రారంభమై, గంగారం, అజ్జమర్రి, బండపోతుగల్, ఫైజాబాద్, శీలాంపల్లి, సోమక్కపేట, రాందాస్‌గూడ, రహీంగూడ తండా, సామ్ల్యా తండాలో ముగుస్తుందని వెల్లడించారు.


వట్‌పల్లి : పోతులబోగుడలో పార్టీలో చేరుతున్న వారికి కండువా కప్పి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే క్రాంతి కిరణ్


సిర్గాపూర్ : పార్టీలో చేరిన వారికి గులాబీ కండువా కప్పుతున్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

# కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాల ఉబిలో పడినట్టే

- అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి క్రాంతి కిరణ్
- అభివృద్ధి చూసే వెల్లువలా పార్టీలో చేరికలు

వట్‌పల్లి, నవంబర్ 11: కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్టాల ఉబిలో పడినట్టేనని అందోల్ ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతి కిరణ్ అన్నారు. మండలంలోని పోతులబోగుడ గ్రామంలో ఎమ్మెల్యే నివాసంలో శనివారం గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో ప్రజలు ఎన్నో కష్టలు పడ్డారు. తాగడానికి నీళ్లు లేక, సమయానికి కరెంటు లేక కటిక చీకట్లును అనుభవించరని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో నీళ్ల కొరతకు గుడ్‌బై, కొదవ లేకుండా కరెంటు, గ్రామాల్లో జరిగిన అభివృద్ధి, ప్రజలకు అండగా సంక్షేమ పథకాలతో ఎటువంటి కష్టాలు దరిచేరకుండా సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలను కంటికి రెప్పాల చూసుకుంటున్నడన్నారు. అలాంటి సీఎం కేసీఆర్‌ను గెలిపించుకునేందుకే మద్దతుగా బీఆర్ఎస్‌లోకి చేరుతూ.. పార్టీని బలపరుస్తున్నరన్నారు. నియోజకవర్గంతో పాటు రాష్ట్రంలో బీఆర్ఎస్‌దే గెలుపు అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


**బీఆర్ఎస్ తోనే గ్రామాల అభివృద్ధి**

సిర్గాపూర్, నవంబర్ 11 :బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని నారాయణఖేడ్ ఎమ్మెల్యే బీఆర్ఎస్ అభ్యర్థి మహారెడ్డి భూపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని వంగ్దాల్ గ్రామంలో కాంగ్రెస్‌కు చెందిన 20కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరాయి. వీరికి ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి గులాబీ కండువ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో షారుఖ్, పండరి, సుభాశ్‌రావుపాటిల్, దేవిదాస్, భరత్, రామప్ప, మల్లేష్, కృష్ణ, విఠల్, విలాశ్, శ్రీకాంత్, అనిల్‌కుమార్, ప్రవీణ్, నవీ న్, శివాజీ, శ్రీకాంత్, సంజుకుమార్, తుకారంపాటిల్, గోవింద్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిని చూసి ఓటెయ్యాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ మహిపాల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు సంజీవరావు, యాదవరావు, సంగం సర్పంచ్ రవిపాటిల్ నాయకులు ఉన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- కాంగ్రెస్ మాటలు నమ్మి మోసపోవద్దు
- మ్యానిఫెస్టోలో ఉన్న హామీలన్నీ నెరవేరుస్తాం
- మహిళల సంక్షేమానికి పథకాలు తీసుకొచ్చాం
- పల్లెప్రగతితో గ్రామాలు, తండాల్లో చాలా అభివృద్ధి పనులు చేశాం
- ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, నవంబర్ 11: బీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్ హయాంలోనే అభివృద్ధి సాధ్యపడిందని బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి తెలిపారు. శనివారం నర్సాపూర్ మండలంలోని ఆద్మాపూర్, జక్కపల్లి, చిప్పల్‌తుర్తి గ్రామాల్లో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి, నర్సాపూర్ బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి తండాకు, గ్రామ పంచాయతీకి సీసీ రోడ్డు వేసినట్లు తెలిపారు. మహిళల సంక్షేమం కోసం కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, ఆరోగ్య మహిళ, ఆరోగ్య లక్ష్మి, కల్యాణలక్ష్మి తదితర పథకాలను ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకొచ్చారన్నా రు. యాదవులకు గొర్రెలు పంపిణీ చేసి, వారి ఆర్థికాభివృద్ధికి సహకరించారన్నారు. ఈసారి బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వీటన్నింటినీ చేస్తామని వెల్లడించారు. బీజేపీ, కాంగ్రెస్ అభ్యర్థులు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. అధికారంలోకి రాగానే గ్రామాల్లో ఇండ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాట్లాడుతూ యాదవులంతా బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డికి ఓటు వేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు మేలు చేసే సంక్షేమ పథకాలు ఆపాలని కుట్రలు చేస్తున్నదన్నారు. కాంగ్రెస్‌కు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారన్నారు. తెలంగాణ ఏర్పడిన తరువాత రైతులకు మంచి రోజులు వచ్చాయని, దేశంలో 24 గంటల కరెంటు ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, గతంలో పల్లెలు ఎట్లుండే ఇప్పుడు ఎట్లయినయో చూసి ఓటేయాలన్నారు. ప్రచారంలో ఎంపీటీసీ సంధ్యారాణి ఛత్రునాయక్, సర్పంచ్‌లు శ్రీనివాస్ వెంకటలక్ష్మి, శ్యామల లక్ష్మణ్‌గౌడ్,నాయకులు సత్యంగౌడ్ పాల్గొన్నారు.


నర్సాపూర్: జక్కపల్లిలో వరి ధాన్యాన్ని ఆరబెడుతూ వినూత్నంగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

## పార్టీ బలోపేతానికి కష్టపడాలి

శివ్వంపేట, నవంబర్ 11: బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కష్టపడి పనిచేయాలని పార్టీ శ్రేణులకు బీఆర్ఎస్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని గోమారంలోని ఆమె నివాసంలో శంకర్‌తండాకు చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులను బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుడిగా పనిచేయాలని సూచించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టో ఉన్న అంశాలను ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించాలని, ఎన్నికల్లో అందరూ సమన్వయంతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు అశోక్‌రెడ్డి, బొల్ల భారతిభిక్షపతి, సీనియర్ నాయకులు మర్రి మహేందర్‌రెడ్డి, బొల్ల ఆంజనేయులు, వాకిటి వీరారెడ్డి, పార్టీలో చేరిన వారు శంకర్, రూప్సింగ్, రాము తదితరులు ఉన్నారు.


కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి